పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య

దోమ.జులై 8 ప్రభాతవార్త : పదవతరగతిలో పాస్ అయ్యేందు రెండు సార్లు పరిక్షలు రాసినా కూడ పాస్ కాకపోవడంతో విద్యార్థి మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ సంఘటన మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో శనివారం జరిగింది.దోమ ఎస్ఐ విశ్వజన్ తెలిపిన వివరాల ప్రకారం కిష్టాపూర్ గ్రామానికి చెందిన కుందెల నర్సిములు కు ఇద్దరు సంతానం మెదటి కుమారుడైన కుందెల నందు కిష్టాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుతున్నాడు.2022.23 విద్యావంత్సరంలో పదవతరగతి మెన్ పరిక్షలు రాశాడు.అందులో గణితంలో పెయిల్ అవ్వగ.తిరిగి సప్లిమెంటరి పరిక్షలు రాశాడు.శుక్రవారం నాడు సప్లిమెంటరి పరిక్షలు విడుదల కావడంతో వాటిలో కూడ పెయిల్ అయ్యాడు.దింతో మనస్తాపానికి గురి అయిన నందు శుక్రవారం నాడు రాత్రి ఎవ్వరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్ళిపోయాడు.శనివారం నాడు కూడ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యు లు వెతకగా గ్రామ శివారులోని చింత చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినాడు.ఈ విషయంపై తండ్రి నర్సిములు దోమ పోలిసులకు పిర్యాదు చేశాడు.కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ విశ్వజన్ తెలిపారు.

రాయల్టీ లేకుండానే సుద్ద తరలింపు

-ఫ్యాక్టరీలలో భారీగా సుద్ద నిల్వలు -ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
-ప్రస్తుతం మైనింగ్ ఆగిన తరలింపు చర్యలు -నిద్రావస్థలో సంబంధిత అధికారులు !!

అక్రమ సుద్ద తవ్వకాలు చేపట్టిన దృశ్యం

పెద్దేముల్, జులై 8, ప్రభాతవార్త:
గత మూడేళ్ళగా సుద్ద తవ్వకాలకు లీజులు లేకున్న అక్రమ మైనింగ్ జోరుగు సాగుతోంది. అక్రమ సుద్ద తవ్వకాలు చేపట్టి రాయల్టీ లేకుండా సుద్ద తరలింపు చేస్తున్న సంబంధిత అధికారులు నిద్రావస్థలో ఉన్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పెద్దేముల్ మండల పరిధిలోని మారెపల్లి, తింసాన్‌పల్లి, రుద్రారం, గోపాల్‌పూర్ తదితర గ్రామాలలో సుద్ద నిక్షేపాలు అధికంగా ఉన్నాయి. అనుమతులు లేకున్నా అక్రమంగా సుద్ద తవ్వకాలు చేపట్టి రాత్రికి రాత్రే తాడిపత్రిల చాటున ప్యాక్టరీలకు తరలించి నిల్వలు చేస్తున్నారు. పట్టపగలే యదేచ్ఛగా తవ్వకాలు చేపడుతున్నారని రెవిన్యు, మైన్స్ అధికారులకు పలువురు పిర్యాదులు చేసిన వారు ఒకరిపై ఒకరు చెప్పుకుంటు కాలయాపన చేస్తున్నారు. అంతేగాకుండా ఓవర్‌లోడ్‌తో సుద్ద రవాణ చేపట్టిన పట్టించుకునే నాథుడేలేరని పలువురు మండిపడుతున్నారు. ఓవర్‌లోడ్ వల్ల సుద్ద పెళ్ళలు రొడ్లపై పడి ప్రమాదాలు చోటు చేసుకున్న అడిగే నాథుడేలేరని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ప్యాక్టరీల యజమానులు వెయ్యి టన్నులకు రాయల్టీ చెల్లించి సుమారు 5 వేల టన్నుల వరకు అక్రమంగా సుద్ద తరలించి నిల్వలు చేసుకుంటున్నారు. సుద్దను గనుల నుంచి ప్యాక్టరీలకు తరలించే ముందు మైన్స్ అధికారుల నుంచి రాయల్టీలు తీసుకొని తరలించాలి కాని ఇందుకు విరుద్దంగా రాత్రికి రాత్రే తరలించి నిల్వలు చేసుకుంటున్నారు. ప్రస్తుతం సుద్ద తవ్వకాలు నిలిచిపోయిన, ఇంతకు ముందు తీసిన సుద్దను గుట్టుచప్పుడు కాకుండా ప్యాక్టరీలకు తరలిస్తున్నారు. కొంతమంది గనుల యజమానులు బినామీ రాయల్టీతో సుద్దను తరలిస్తున్నట్లు పలువురు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. ఇట్టి విషయము మైన్స్ అధికారులకు తెలిసిన పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఎవరైన పిర్యాదు చేస్తే నామ మాత్రపు తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైన రాయల్టీ లేకుండా అక్రమంగా సుద్ద తరలింపు

ఓవర్‌లోడ్‌తో వెళుతున్న టిప్పర్

చేస్తు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా సుద్దను విదేశాలకు ఎగుమతులు చేస్తు ఈ వ్యాపారంలోకి ఎవరిని రానియకుండా ఓ కంపెని యాజమాన్యం అడ్డుకుంటుంది. ఇతరులు, యువకులు సుద్ద వ్యాపారంలో స్థిరపడాలని ముందుకొస్తే వారిపై బెదిరింపులు, ఎగుమతులు జరగకుండా అడ్డంకులు సృష్టిస్తోంది. ఏకచత్రాదిపత్యంతో సాగుతున్న అక్రమ మైనింగ్‌ను సంబందిత అధికారులు అడ్డుకొని వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

సాంకేతిక,వైద్య కళాశాలల నిలయంగా మహేశ్వరం నియోజకవర్గం

-విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రా రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:
కేజి టూ పిజి సాంకేతిక,వైద్య కళాశాలల నిలయంగా మహేశ్వరం నియోజకవర్గం మారిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సభితాఇంద్రా రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ..మహేశ్వరం నియోజకవర్గంలో తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి పరచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి స్పష్టం చేశారు.మహేశ్వరం మండల కేంద్రంలో ఇప్పటికే ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని,డిగ్రీ కళాశాల ఒక పాలిటెక్నిక్ కళాశాల కావాలని ప్రజాప్రతినధులు,స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు ఈ రెంటిని కూడ మంజూరు చేయడం జరిగిందని ఇప్పటికే బడంగ్‌పేటలో ఒక పాలిటెక్నిక్ కళాశాల,మహేశ్వరంలో కూడ రెండవ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పటు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.24కోట్లు ఖర్చు చేస్తుందని అమే చెప్పారు.కస్తూరిబా పాఠశాల,డైడ్ కళాశాల, కేసి తండా ప్రాంతంలో జిల్లా పరిషత్ పాఠశాల నిర్మించనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలో 16 డిగ్రీ గురుకుల కళాశాలలు మంజూరుకాగా రంగారెడ్డి జిల్లాకు రెండు మంజూరుకాగా అందులో షాద్‌నగర్‌లో బాలికల కళాశాల,కందుకూర్‌లో బీసి డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి నిధులు విరివిరిగా ఇస్తున్న ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థినీల విద్యపై కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారని 18ఏండ్లు నిండిన తరువాతే పెళ్ళి చేయాలని దీంతో కళ్యాణలక్ష్మి పథకం అందుతుందని అన్నారు .కార్యక్రమంలో మండల ఎంపిపి అధ్యక్షుడు రఘుమారెడ్డి,వైస్ ఎంపిపి సునితా అంద్యానాయక్,గ్రామ సర్పంచ్ మోతిలాల్ నాయక్,పార్టీనాయకులు అంగోత్ రాజునాయక్,బి.మల్లేష్ యాదవ్,కంది రమేష్, కూన యాదయ్య,ఏ.చంద్రయ్య ముదిరాజ్,ఎస్ చంద్రయ్య,వర్కల యాదయ్య గౌడ్,ఎం నవీన్,బి శ్రీనివాస్ రెడ్డి,జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి

భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న అతిరుద్ర మహాయాగం

పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు.

తాండూరు, జూలై 8, ప్రభాతవార్త :
వికారాబాద్ జిల్లా తాండూరులో ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న రాజశ్యామల, శతచండీ, సౌరలక్ష్మి, సుదర్శన సహిత అతిరుద్ర మహాయాగాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. లోక కళ్యాణార్థం ఎమ్మెల్యే చేపట్టిన యాగం 6వ రోజు వైభవంగా కొనసాగింది. అతిరుద్ర మహాయాగంలో భాగంగా శనివారం ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి ఉదయం సనాతన ధర్మ సంరక్షణ కోసం భగవాన్ ప్రీతిగా వేదస్వస్తి, గోపూజ, విజ్ఞేశ్వర పూజ, పుణ్యాహవచనము, పంచగవ్య ప్రాసన, నవగ్రహ పూజ, అర్చన హావనము, సూర్య నమస్కారములు, మృత్తికా లింగార్చన అభిషేకం, చండీ పారాయణము, మహావిద్య, విశేషస్తుతి హవనము, శ్రీచక్రనవార్ణన అర్చన, శ్రీకామాక్షి సహిత శ్రీ చక్రమహామేరువుకు శతచ్ఛిత్రాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ యాగంతో పట్టణ ప్రముఖులు, నియోజకవర్గంలోని వివిద మండలాలు, గ్రామాల నేతలు, దంపతులు భక్తిశ్రద్ధలతో యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న రాజశ్యామల, శతచండీ, సౌరలక్ష్మి, సుదర్శన సహిత అతిరుద్ర మహాయాగంలో 6వ రోజు జగద్గురు శ్రీశైలం పీఠాధిపతి డాక్టర్ 1008శ్రీ చెన్న సిద్ధరామ పండితారాధ్య శివస్వాముల వారు, అదేవిదంగా శ్రీశ్రీశ్రీ ఉజ్జయినీ మహాసంస్థాన పీఠాధిపతి జగద్గురువులు 1008శ్రీ సిద్ధలింగ రాజదేశకేంద్రం శివాచార్యులు యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులను, కుటుంబసభ్యులను, యాగంలో పాల్గొన్న దంపతులను ఆశీర్వదించారు.

కులవృత్తి దారులకు ప్రభుత్వం చేయూత

-ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం, జులై 8, ప్రభాతవార్త:
కులవృత్తి దారులకు తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనందించడంతో గ్రామీణ ఆర్థికవ్యవస్తను బలోపేతం చేయడానికి సంకల్పించిందని రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ ఆధ్యక్షులు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శాలివాహన (కుమ్మర) కులవృత్తిదారులు శనివారం ఆయన నివాసంలో కలిసి తమ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిలల్లో వెనుకబడిన వారికి తగు ఆర్థిక ప్రోత్సాహం అందించడానికి కెసిఆర్ ప్రభుత్వం తగు పథకాలను రూపోందించచి అమలు చేస్తుందన్నారు.బిసి విద్యార్థులకు సరిపడ గురుకులాలు ప్రారంభించి వారికి ఉన్నత విద్యవంతలుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు.మహాత్మజ్యోతీరావు పూలే ఓవర్‌సీస్ విద్యా పథకం ద్వార విదేశీవిద్యను అభ్యసించే విద్యార్థులకు రూ.20లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తుందని వివరించారు.చదువుకెనే వారికి తగిన ప్రోత్సాం పాటు కులవృత్తి దారుల అభివృద్ధికి చర్యలు చేపడుతుందనని చెప్పిరు.వివిద కులాలవారికి ఆర్థికంగ ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపడుతుందని తెలిపారు. దిశలవారిగ ప్రతి బిసి కుటుంబానికి ఆర్థిక చేయూతనివ్వడానికి కెసిఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి,మండల శాలివాహన సంఘం అధ్యక్షులు బత్తుల జంగయ్య, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు బూడిద రాంరెడ్డి,సర్పంచ్ చిలుకల యాదగిరి,బీరప్ప,జంగారెడ్డి,సంఘం నాయకులు శ్రీశైలం,కిష్టయ్య ,రమేష్, జానకిరాం,సత్తయ్య తదితరులున్నారు.

ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి శాలివాహన కులస్తుల సమస్యలు వివరిస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్‌లో బీఆర్ఎస్ పార్టీకి ముకుమ్మడి రాజీనామాలు

-ఆర్ఓబీ నిర్మాణంపై సర్కార్ నిర్లక్ష్యమే కారణం

ఘట్‌కేసర్, జూలై 8, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్‌లో శనివారం బీఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ, కుల, యువజన సంఘాల నాయకులు ఆపార్టీకి గుడ్‌బై చెప్పారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి చెందిన వారు రైల్వేగేటుపై నిర్మిస్తున్న ఆర్ఓబీపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ముకుమ్మడి రాజీనామాలు చేశారు. ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీ చౌరస్తాలోని టిఎన్ఆర్ కన్వెన్షన్‌హాలులో శనివారం మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దాదాపు 400 మంది దాకా బీఆర్ఎస్‌పార్టీకి రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వాలకు, పదవులకు రాజీనామాలు చేసి రైల్వేవంతెన నిర్మాణం పూర్తయ్యే వరకు పోరాటం చేయాలని నిర్ణయించుకున్నారు. ఇటీవల మున్సిపల్ కమిటీలో బాధ్యతలు ఉన్న కొందరు నాయకులు తమ పదవులను వదిలి బయటకు వచ్చారు. మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ కోశాధికారి శశిధరన్, మైనారిటీ సెల్ అధ్యక్షులు కుతుబుద్దిన్, 9, 10 వార్డు కమిటీల అధ్యక్షులు దంతాల వెంకటయ్య, నాగభూషణం, ఇడబ్ల్యుఎస్‌కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు కేశవపట్నం అంజనేయులు, మాజీ వార్డుసభ్యులు బర్ల దేవేందర్, రాంమోహన్‌తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు గులాబిపార్టీకి గుడ్‌బై చెప్పారు. వంతెన పూర్తయ్యే దాకా పోరాటం చేస్తామని ముక్త కంఠంతో నినదించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హాయాలంలో వంతెనకు శంకుస్థాపన చేశారని 2009 నుంచి ఆర్ఓబీ పనులు కొనసాగుతున్నాయని ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర

ఘట్‌కేసర్‌లో బీఆర్ఎస్‌పార్టీకి రాజీనామాలు చేసిన నాయకులు, కాలనీల నాయకులు, యువజన, కులసంఘాల సభ్యులు

జాప్యం జరుగుతుందని మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ పేర్కొన్నారు. గత మున్సిపల్ ఎన్నికల ముందు మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, మల్లారెడ్డిలు వచ్చి బాలాజీనగర్‌లో ఇళ్లను క్రమబద్ధీకరణ చేస్తామని వాగ్దానం చేసి మరచిపోయారని విమర్శించారు. వందల కోట్ల రుపాయల విలువైన ఆస్తులు కల్గిన గురుకుల్ విద్యాసంస్థను అభివృద్ధి చేయకుండా సర్కార్ అలసత్వం ప్రదర్శిస్తుందని, ఘట్‌కేసర్ పట్టణం నుంచి స్టాంపు డ్యూటీలు, కమర్షియల్ టాక్సులు, జీఎస్‌టీ, ఇంధన అమ్మకాల రూపేణా ఏడాదికి వందల కోట్ల రుపాయల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు వెళ్తుందని ఇక్కడ మాత్రం అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఓబీ పూర్తి చేయాలని గత సంవత్సరం జూలైలో ఆందోళన చేయగా మంత్రి మల్లారెడ్డి వచ్చి మూడు నెలల్లో పనులు చేపడుతామని హామీ ఇచ్చి విస్మరించారని, రైల్వేగేటుతో అత్యవసర సమయాల్లో ప్రజల ప్రాణాలు పోతున్నాయని, కొందరు స్వార్థం కోసం వంతెన పనులు కాకుండా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని, ప్రజలు ఓట్లను అమ్ముకోవద్దని, మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గానికి కేటాయించిన నిధులను ప్రజలకు తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైల్వే వంతెన పూర్తి చేసేవరకు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు తమతో కలిసి రావాలని అఖిలపక్షం కూడా మద్దతు ప్రకటించిందని పోరాట కార్యాచరణ రూపొందించనున్నట్లు అబ్బసాని స్పష్టం చేశారు. ఈసమావేశంలో నాయకులు గోరకంటి రవీందర్, బర్ల రాధాకృష్ణ, ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, సార శ్రీనివాస్‌గౌడ్, అబ్బసాని పొన్నయ్యయాదవ్, సోమసాని వెంకటేశ్, దంతూరి గోపాల్‌గౌడ్, అబ్బగోని నాగరాజుగౌడ్, ఆర్.రాంచందర్, గోదా సురేశ్‌యాదవ్, సార శ్రీనివాస్‌గౌడ్, కిషన్‌రావు, రంగయ్య, ముత్యాలు, వీరేందర్‌యాదవ్, నరేందర్, అనిల్ కుమార్, సురేశ్, జంగయ్య, శ్రీరామ్, యాదగిరియాదవ్, సాయి, రాజు, సుధాకర్, అంబేద్కర్‌నగర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, గాంధీనగర్, ద్వారకానగర్ కాలనీ వాసులు, యువజన, కుల సంఘాల సభ్యులు, రైల్వేవంతెన బాధితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముదురుతున్న పీరంపల్లి గ్రామ 'పంచాయితీ'

-భవన నిర్మాణంపై అభ్యంతరాలు -చోద్యం చూస్తున్న అధికారులు

వికారాబాద్,జులై 08, ప్రభాతవార్త:
సమస్యాత్మక గ్రామాల్లో ఒకటిగా వికారాబాద్ మండలం పీరంపల్లి గ్రామం పేరొందింది. గతంలో ఫ్యాక్షన్ గొడవల మాదిరి ఈ గ్రామ వాతావరణం ఉండేది. ఇప్పుడిప్పుడే ప్రశాంత వాతావరణం నెలకొంటున్న తరుణంలో గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులతో పాత పంచాయితీలకు తెరలేపినట్లు అవుతుంది. గ్రామ సర్పంచ్ అధికార పార్టీకి చెందినవారు కావడంతో వారు సూచించిన స్థలంలోనే గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచిం చడంతో అధికారులు సైతం నూతన భవన నిర్మాణం కోసం పునాది పనులు ప్రారంభించారు. ఈ విషయమై మాజీ సర్పంచ్ గురువారెడ్డి, చుట్టు పక్కల వారు పలు అభ్యంతరాలు తెలుపుతూ అధికారుల కు విన్నపాలు చేశారు. ఈ విషయాన్ని అధికారులు పెడ చెవిన పెట్టడంతో ఇరు వర్గాలు గొడవలకు సిద్ధమవుతున్నారు. శనివారం మాజీ సర్పంచ్ గురువారెడ్డి పలువురు మీడియా ప్రతినిధులతో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ప్రశాంతంగా ఉన్న ఊరిలో గ్రామ పంచాయితీ భవన నిర్మాణంతో చిచ్చు రేపడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని, దీంతో పక్కవారికి కనీసం ఇంట్లో వెళ్ళేందుకు దారి కూడా వదలకుండా నిర్మాణ పనులు చేపట్టడం అధికారులకు తగదని మండిపడ్డారు. ఉద్దేశపూర్వకంగా గ్రామస్తులను ఇబ్బంది పెట్టాలనే ఇండ్ల మద్యలో ఇరుకుగా ఉన్న స్థలంలో గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులు చేపడుతున్నారని అన్నారు. గ్రామ పంచాయితీ భవనం పక్కన ఉన్న ఇండ్ల వారికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా వారి ఖాళీ స్థలాలను ఆక్రమించి ఇబ్బందులకు గురి చేయడం సరైందికాదన్నారు. లోలోపల గ్రామ పంచాయితీ తీర్మాణ ఎ

పీరంపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణం కోసం తవ్విన పిల్లర్ గుంతలు

త్రం సమర్పించి ధౌర్జన్యంగా గ్రామ పంచాయితీ భవనం నిర్మించాలని కొందరు వ్యక్తులు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. తాము అభివృద్ధికి అడ్డుకాదని, అందరికీ ఆమోదయోగ్యమైన స్థలంలో నూతన పంచాయితీ భవన నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన కోరారు. ఈ విషయంలో జిల్లా అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో గ్రామంలో శాంతి భద్ర తలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామ పంచాయితీ భవన నిర్మాణం చేపడుతాంః డీపీఓ తరుణ్‌కుమార్

పీరంపల్లి గ్రామ పంచాయితీ భవన నిర్మాణంపై కొందరు గ్రామస్తులు అభ్యంతరం తెలిపారని, క్రిందిస్థాయి అధికారులకు విచారణ చేయాలని ఆదేశించినట్లు జిల్లా పంచాయితీ అధికారి తరుణ్‌కుమార్ తెలిపారు. అభ్యంతరాలు తెలిపే వారు సరైన ఆధారాలు ఉన్నట్లైతే తమకు సమర్పించాలని, తగు విచారణ జరిపించి, ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులు చేపడుతామన్నారు. ఈ విషయంలో గ్రామస్తులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదని, అభివృద్ధి పనులకు గ్రామ ప్రజలు సహకరించాల్సిన అవసరం ఎంతైన ఉందని డీపీఓ వివరణ ఇచ్చారు.

మన స్థాపంతో చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి మృతి

పెద్దేముల్, జులై 8, ప్రభాతవార్త:
మనస్థాపంతో ఓ వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని మృతిచెందిన సంఘటన పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ విద్యాచరణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన పెద్ద కుర్వ గోపాల్ (35)12 సంవత్సరాల క్రితం పెద్దేముల్ మండలం జనగాం గ్రామానికి చెందిన కుర్వ మాణెప్ప కూతురు బుజ్జమ్మను పెళ్ళి చేసుకున్నాడు. వివాహం అయిన తరువాత కొన్ని రోజుల వరకు బాగానే ఉన్నారు. తరువాత సంసార విషయంలో మనస్పర్థలు వచ్చి గొడవలు పడుతుండెవారు. నెల రోజుల క్రితంభార్యభర్తలు గొడవపడి మృతుని భార్య బుజ్జమ్మ తన తల్లిగారి ఇంటికి జనగామకు వచ్చారు. భార్యను తీసుకు రావడానికి శుక్రవారం మృతుడు గోపాల్ జనగాంకు వెళ్ళగా అతడి భార్య బుజ్జమ్మ, ఆమే సోదరుడు అన్నసారం నర్సిములు, ఆమే తండ్రి మాణెప్పలు ముగ్గురు కలిసి మృతుడితో గొడవపడుతు ఎందుకు బ్రతికినావురా చావుపో అని తిట్టగా మనస్థాపం చెందిన మృతుడు గోపాల్ జనగాం శివారులో అన్నసారం నర్సిములు వ్యవసాయ పొలంవద్ద చెట్టుకు ఉరి వేసుకొని మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి లక్ష్మమ్మ పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

-స్వర్గీయ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి
-టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి

శామీర్‌పేటలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి, పాల్గొన్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

శామీర్‌పేట, జూలై 8, ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రంలో వచ్చె ఎన్నికల్లో ఇక రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, దివంగత మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి జరుగుతుందని టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం శామీర్‌పేటలోని రాజీవరహదారి వైఎస్ఆర్ చౌరస్తా వద్ద దివంగత ఉమ్మడి రాష్ట్ర సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగ ఆయన విగ్రహానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగ నివాళులు అర్పించారు. అదే విధంగ తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ పాల్గొన్న ..టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో,రాష్ట్రంలో నాడు కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో పేదలకు సంక్షేమ పథకాలు అందినట్లు, వైఎస్ఆర్ సిఎంగా పనిచేసి పార్టీలకు అతీతంగ పేదలను అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించి ప్రజల్లో నిలిచారని అన్నారు. కేంద్రంలో యుపిఏ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఎఐసిసి అగ్రనాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు అధికారంను కోరుకుంటున్నారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట గ్రామ మాజీ సర్పంచు డి.అరుణ్‌కుమార్, శామీర్‌పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.శంకర్‌గౌడ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జి.బాల్‌రాజ్‌గౌడ్, ఎం. మహేందర్‌యాదవ్, మాజీ సర్పంచు ఎల మల్లేశ్, మండల కాంగ్రెస్ నాయకులు తుంకి బిక్షపతి, యు.వెంకటేశ, వై.నాగేశ్వర్‌గౌడ్, ఎ.భాస్కర్‌గౌడ్, కె.నర్మద, ఎస్.ఆనంద్, నవీన్‌రెడ్డి, ధర్మరెడ్డి, బిక్షపతి, అంజనేయులు, యాదగిరి, రాజు, భరత్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ..అదే విధంగ దేవరయాంజాల్‌లో జరిగిన కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, తూంకుంట 4వ వార్డు కౌన్సిలర్ ఎస్.మధుసూదన్‌రెడ్డి, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఆర్.భరత్‌సింగ్, శ్రీనివాస్‌రెడ్డి,శంకర్‌గౌడ్, కొండల్‌రెడ్డి,మురళిగౌడ్, యాదగిరి,శ్రీనివాస్‌యాదవ్, మురళిగౌడ్, పి.లక్ష్మీనారాయణ, ధర్మారెడ్డి, హరిగోపాల్, రవీందర్‌గౌడ్, రాంచందర్‌యాదవ్, దర్శన్‌గౌడ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, వివిధ వార్డుల కాంగ్రెస్

బొడ్రాయి పండుగకు ఉత్సవ కమిటీ ఎంపిక

-అధ్యక్షులుగా బండారి దాసుగౌడ్

ఘట్‌కేసర్, జూలై 8, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్‌లో ఈనెల 29 నుంచి అక్టోబర్ 1 వరకు బొడ్రాయి పండుగ నిర్వహించాలని పెద్దలు నిర్ణయించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ సర్దార్‌పాపన్న చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పట్టణంలోని పెద్దలు, కులసంఘాల నాయకులు, పనిబాటల వారితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఈనెల 29 నుంచి అక్టోబర్ 1 వరకు బొడ్రాయి పండగను నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఉత్సవ కమిటీని అందరి ఆమోదంతో ఎంపిక చేశారు. బొడ్రాయి పండుగ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా మాజీ ఎంపిపి బండారి దాసుగౌడ్‌ను ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా గ్యార బాలయ్య, పొట్లచెరువు నారాయణ, లగ్గోని శాంతన్‌బాబు, మడిపడిగె హరిశంకర్, ఎజ్జెల రఘు, ఎర్రోళ్ల మైసయ్య, దయ్యాల గట్టయ్య, బర్ల హరిశ ంకర్, పవన్‌చారీ, విశ్వనాథ్‌గుప్త, మేకల బిక్షపతి, ఎర్రోళ్ల సత్యనారాయణ, మెడబోయిన నరేశ్, రాజబోయిన యాదగిరియాదవ్, ఉట్కూరి అశోక్‌గౌడ్, రొడ్డ యాదగిరి, సాల్వేరు కిరణ్, జి.అ ంజనేయులులను ఎంపిక చేశారు. కమిటీ సలహాదారులుగా మాజీ సర్పంచ్ సింగిరెడ్డి రాంరెడ్డి, బర్ల అంజనేయులు, కందకట్ల పద్మారెడ్డి, మేకల దాసు, పి.నర్సింహ్మాచారీలను ఎన్నుకొని కమిటీ నిర్వహణ బాధ్యతలను సభ్యులకు తెలియజేశారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

-టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి

బహుమతులు ప్రధానం చేస్తున్న టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, జులై 8, ప్రభాతవార్త:
క్రీడలు మానసిక,శారీరిక దృఢత్వానికి దోహదపడతాయిని టిపిసిసి ఉపాధ్యక్షులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు.మండల పరిధిలోని కొంగర కాలాన్‌లో క్రీ॥శే శరవయ్య గౌడ్ స్మారకార్థం తన కుమారులు సుమన్ గౌడ్,భానుచందర్ గౌడ్,కిషోర్ గౌడ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించి క్రికేట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో జడ్పి ఫ్లోర్ లీడర్,టిపిసిసి ప్రధాన కార్యదర్శి భూపతిగళ్ల మహిపాల్,చిలుక మధుసూదన్ రెడ్డి,మున్సిపల్ చైర్మెన్ కొత్త హార్దిక,ప్రవీణ్ గౌడ్,టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ శవకుమార్ మున్సిపల్ అధ్యక్షులు గౌని బాలరాజు గౌడ్,కొత్త కుర్మ మంగమ్మ,సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి,పాండు రంగారెడ్డి,ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

శామీర్‌పేట, జూలై 8, ప్రభాతవార్త
అంతాయిపల్లి గ్రామ చెరువు సమీపంలో ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు శామీర్‌పేట పోలీసులు పేర్కొన్నారు. అయితే కుళ్లి పోయి ఉన్న గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు శనివారం ఉదయం 8.40గంటల సమయంలో 100డయల్‌కు కాల్ రావటంతో సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి చూసి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహంగ ఉండి గుర్తుపట్టకుండ ఉందని తెలిపారు. కుళ్లిపోయిన స్థితిలో శవం పడి ఉండి గుర్తుపట్టని స్థితిలో ఉన్నట్లు వివరించారు. మృతుడు సుమారు వయసు 40-45సంవత్సరాల మధ్య ఉంటారని, ఎత్తు 5.0ఫీట్‌లు ఉన్నట్లు, పైన ఒక పసుపు రంగు గల బట్ట ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కొన్ని రోజుల కిందటనే మృతిచెంది ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు మృతున్ని గుర్తించటానికి ఆ చూకి, వివరాలు, కారణాలు, ఆరా తీస్తున్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తూంకుంట మున్సిపాల్టీలో వార్డుల వారీగా కాంగ్రెస్ కమిటీలకు ఎన్నికలు

శామీర్‌పేట, జూలై 8, ప్రభాతవార్త
తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డులలో కాంగ్రెస్ కమిటీలను వార్డుల వారీగ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎన్నుకోవటం జరిగిందని తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి తెలిపారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీకి సంబంధించి వార్డుల వారీగ కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకోవటం జరిగిందని ఆయన వివరించారు. 1,5, 7వార్డులలో కాంగ్రెస్ కమిటీలను ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు జైపాల్‌రెడ్డి తెలిపారు. ఈ వార్డులలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజ్‌పుత్ భరత్‌సింగ్, చిర్రబోయిన రాంచందర్‌యాదవ్, మున్సిపల్ ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు రవీందర్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి సమక్షంలో కమిటీల ఎన్నికలు నిర్వహించారు. తూంకుంట 1వ వార్డు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా రాజ్‌పుత్ భరత్‌సింగ్, ఉపాధ్యక్షులుగా కత్తి సన్నీ, ప్రధాన కార్యదర్శిగ కత్తి నవీన్, కార్యదర్శిగ బి.ఆధిత్య, కోశాధికారిగ జత్వాల విజయ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా తలగామ మహేశ్, ఉపాధ్యక్షులుగ చంద్రగిరి విక్రమ్, ప్రధాన కార్యదర్శిగ రంగు సందీప్, కార్యదర్శిగ తూంకుంట అరుణ్, ఓబిసిసెల్ అధ్యక్షులుగా పంజాల సాయి, మైనార్టీ సెల్ అధ్యక్షులుగ మహ్మద్ పాష, 5వ వార్డు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగ మునిగొండ నరేశ్, ఉపాధ్యక్షులుగ మునిగొండ రాము, ప్రధాన కార్యదర్శిగ ఎం.వెంకటేశ, 7వ వార్డు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగ మన్నె బిక్షపతి, ఉపాధ్యక్షులుగ రాజ్‌పుత్ నితీష్‌సింగ్, ప్రధాన కార్యదర్శిగ గట్టు ప్రదీప్, కార్యదర్శిగ బొల్లబోయిన కిరణ్, 7వ వార్డు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగ కుతాడి రాజు, ఉపాధ్యక్షులుగ మన్నె రాజు, ఓబిసి సెల్ అధ్యక్షులుగ బి.నర్సింహ్మ యాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగ తూంకుంట మంజులను ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సొసైటీ మాజీ డైరక్టర్ మొగుళ్ల శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాణాల జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వలందాసు మురళీగౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు పి.ధర్మారెడ్డి, మున్సిపల్ పార్టీ యూత్ అధ్యక్షులు జగదీశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్, ఉప్పరిపల్లి 2వవార్డు కాంగ్రెస్ అధ్యక్షులు గురిజాల బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

సిఐ యాదయ్యగౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

షాబాద్, జూలై 8, ప్రభాతవార్త :
షాబాద్ పోలీస్‌స్టేషన్‌కు నూతనంగా వచ్చిన సీఐ యాదయ్యగౌడ్‌ను కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు గుడుపల్లి పెంటారెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరి నరేష్, మహేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సీఐ యాదయ్యగౌడ్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

అన్నిమతాల సారం మానవత్వమే : మంత్రి సబితారెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,హైదరాబాద్, జులై 8, ప్రభాతవార్త:
అన్ని మతాల సారం మానవత్వమే అని,ప్రపంచ శాంతి కోసం ప్రార్థించడం గొప్ప విషయమని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి అన్నారు.శనివారం తుకుగూడ మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ ఇండ్రస్ట్రియల్ ఏరియాలో క్రైస్తవుల సమాది తోటను ప్రారంభించారు.అనంతరం ఎస్ ఎస్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో ఆమే పాల్గొని మాట్లాడతూ... ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు .శాంతి,కరుణ,ప్రేమ,సేవ అన్న జీసెస్ బోధనలు గొప్పవని,ఈ బోధనలతో సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం నెటకొంటుందన్నారు.మహేశ్వరంలో క్రైస్తవులు సమాధుల తోట స్థలం కోసం తీరవంగా శ్రమించి సాధించుకున్నారన్నారు. క్రిస్టియన్ మైనారిటీల ఆత్మగౌరవం పెంపోందించేలా ఉప్పల్ భగాయాత్‌లో రెండెకరాల్లో క్రిస్టియన్ భవనం నిర్మిస్తున్నారన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలో కూడ క్రిస్టియరన్ భవనం నిర్మించడానికి కృషి చేస్తానని చెప్పారు.క్రిస్టియన్ నిరుద్యోగులకు డ్రైవర్ కం ఓనర్ పథకం కింద కార్లు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.అదేవిదంగా విదేశాల్లో విద్యను అభ్యసించేందుకు ఓవర్‌సిస్ స్కాలర్ షిప్ రూ.20లక్షలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్నట్లు చెప్పారు.కార్యక్రమంలో యువనాయకులు కార్తీక్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం క్రిస్టియన్ సొసైటి సంఘం అధ్యక్షులు డాక్టర్ జె.ఇమాన్యూల్,ప్రధాన కార్యదర్శి ఈ.ఇజ్రయిల్,ఉపాధ్యాక్షులు బోడ బాల్‌రాజ్,వరప్రసాద్,ఎస్.ఎబ్‌నైజర్,మోజెస్,ఎం.నాయక్,కార్యనిర్వాహక కార్యదర్శి ఎం.సాయిలు(సామెల్), డి.జాశివ ,జానిబాబు,ఎం.సోమేశ్వర్ రావు,ఎం.పాపయ్య, జాన్స్ కెనెడి,జె.బాలసింగ్,బాల్‌రాజతో పాటు తుక్కుగూడ మున్సిపల్ వైస్ చైర్మెన్ బి.వెంకట్ రెడ్డి,బడంగ్‌పేట్ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు సమైఖ్యజ్యోతి ఆశోక్,కౌన్సిలర్లు రెడ్డిగల్ల సుమన్,సామెల్ రాజు,రవీందర్ నాయక్,బిఆర్ఎస్ నాయకులు బాట సురేష్,కే.సుందర్,ఆంగోత్ రాజు నాయక్,లచ్చిరాం నాయక్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు దీక్ష చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న టీటిడిపి మల్కాజ్‌గిరి పార్లమెంట్ అధ్యక్షులు అశోక్‌కుమార్‌గౌడ్

మంచాల మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద మూడవ రోజు సమ్మే చేస్తున్న జీ పి ఉద్యోగ కార్మికుల

ఘట్‌కేసర్, జూలై 8, ప్రభాతవార్త: గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో మూడోరోజుకు చేరింది. కార్మికులను పర్మనెంట్ చేసి వేతనాలు పెం చాలని డిమాండ్ చేస్తూ గురువారం నుంచి సమ్మెకు దిగారు. సీఐటీయూ, ఏఐటీయూసి కార్మిక యూనియన్ల్ ఆధ్వర్యంలో కార్మికులు ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం ముందు టెంటు వేసుకొని సమ్మె చేపట్టారు. సమ్మెకు పలు పార్టీల నాయకులు వచ్చి సంఘీభావం తెలిపారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, మండల శాఖ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, ఉపాధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి కంట్లం చెన్నప్ప, పాటి సురేందర్‌రెడ్డి, టి.మహేశ్, బత్తుల మహేశ్‌గౌడ్, మడ్డి రాముగౌడ్, పి.నర్సింగ్‌రావు, బీఎస్‌పీ జిల్లా అధ్యక్షులు చీర్యాల జంగయ్యలు విచ్చేసి సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం తెలిపారు. సీఐటీయూ జిల్లా నాయకులు చింతల యాదయ్య, ఎఐటీయూసీ జిల్లా నాయకులు కల్లూరి జయచంద్రలు సమ్మె శిభిరానికి మద్దతు ప్రకటించి మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు పనికి తగ్గ వేతనాలు చెల్లించడం లేదని వెట్టి చాకిరి చేయిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జీఓనెం.60 ప్రకారం స్వీపర్లకు రూ.15,600లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్లు, డ్రైవర్లు, కారోబార్, బిల్‌కలెక్టర్లకు రూ.19 వేలు కనీస వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, ఫీఎఫ్, రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. 8 గంటల పనిదినాన్ని అమలు చేయాలని, వారంతపు సెలవులు, పండుగలకు సెలవులు, జాతీయ ఆర్జిత సెలవు దినాలను అమలు చేయాలన్నారు. కార్మికుల 17 డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ, ఎఐటీయూసి మండల కార్యదర్శులు సభిత, ఈశ్వర్, చంద్రమౌళి, యాదగిరి, దాసు, సోమన్న, భారతమ్మ, దానయ్య, లక్ష్మి, బిక్షపతి, ముత్తమ్మ, నరేశ్, కనకరాజు, కిష్టమ్మ, పద్మ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం మండలంలో...

ఇబ్రహీంపట్నం, జులై 8, ప్రభాతవార్త: న్యాయ బద్ధమైన హక్కుల సాధన కొసం గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికుల చేపట్టిన సమ్మెకు ప్రజాప్రతినిధులు మద్దతు తెలపాలని గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికుల జెఎస్సి జిల్లా చైర్మెన్ గ్యార పాండు కొరారు. గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికుల చేపట్టిన సమ్మే శనివారం మూడవ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వ ఉద్యోగికి లేనంత తక్కువ జీతంతో ప్రభుత్వం తీసుకొచ్చిన జివో 51 ప్రకారం మల్టి పర్పస్ పనివిదానం నిబంధనలను తీసుకొచ్చిందని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నిబంధనలతో కార్మికులకు రాని పననులు చేపించడంతో పలు సందర్భాల్లో ప్రాణాలు కొల్పొయిన ఘనలు కూడ ఉన్నాయని ఆవేదని వ్యక్తం చేశారు.చాలీచాలని జీతాలతో గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికుల జీవితాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మికుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఖాజాపాష,భాస్కర్,నాయకులు జంగయ్య, శంకరయ్య,సురేష్, వెంకటేష్,స్వరూప, అర్జున్,యాదయ్య,దర్శన్ తదితరులున్నారు.

పంచాయతీ కార్మికుల సంక్షేమంపై మంత్రికి అవగాహన లేదు

-స్వరాష్ట్రంలో కార్మికుల బతుకులు అధ్వాన్నం: వజ్రేశ్

ఘట్‌కేసర్, జూలై 8, ప్రభాతవార్త:
కార్మిక చట్టాలు, సంక్షేమంపై మం త్రి మల్లారెడ్డికి అవగాహన లేదని టీపీసీసీ ఉపా ధ్యక్షులు టి.వ జ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల దీక్షా శిభిరాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కార్మికుల బతుకులు బాగు పడటం లేదన్నారు. రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు గడుస్తున్నా పంచాయతీ కార్మికుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన విమర్శించారు. కార్మిక చట్టాలు, సమస్యలపై అవగాహన లేని మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గానికి ప్రాతినిద్యం వహించడం మన దౌర్భాగ్యమని, కార్మికుల డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగించాలని వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని నాయకులు నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో సీఐటి యు, ఎఐటీసీయూ నాయకులు చింతల యాదయ్య, సబిత, కల్లూరి జయచంద్ర, ఈశ్వర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబు రావుగౌడ్, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.వినోద్‌కుమార్, చౌదరిగూడ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్, అవుషాపూర్ అధ్యక్షులు సల్మాన్ ఖాన్, నాయకులు అంజ నేయులు, కంచర్ల వెంకట్‌రెడ్డి, సైక్‌బాబా, సురేశ్‌గౌడ్, కాసుల వెంకటేశ్‌గౌడ్, సా యిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడుతున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

వైఎస్ఆర్ అందించిన సేవలు చిరస్మరణీయం

ఘట్‌కేసర్‌లో వైఎస్ఆర్‌కు నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

ఘట్‌కేసర్, జూలై 8, ప్రభాతవార్త:
పేదప్రజల సంక్షేమమే పరమావధిగా సేవలందించ మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతిని నిర్వహించారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్‌తో పాటు పలువురు నాయకులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాళలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర భంగా వజ్రేశ్‌యాదవ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ రాజీవ్‌ఆరోగ్యశ్రీ, విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి సరిత, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, డీపీసీ మాజీ సభ్యులు ఎన్‌వై.భానుప్రకాష్, పట్టణ అధ్యక్షులు ఉల్లి అంజనేయులు, పోచార ం మున్సిపల్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, జవహర్‌నగర్ అధ్యక్షులు శ్రీకాంత్‌యాదవ్, మూడుచింతలపల్లి అధ్యక్షులు నర్సింహ్మయాదవ్, గుండ్లపోచంపల్లి అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, కీసర అధ్యక్షులు కోళ్ల కృష్ణయాదవ్, మేడ్చల్ బిబ్లాక్ ఎస్‌సీ సెల్ అధ్యక్షులు కుర్రి మహేశ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావుగౌడ్, ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్ చాపరాజు, మండల, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.వినోద్‌కుమార్, బొక్క సంజీవరెడ్డి, చౌదరిగూడ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్, పోచారం మహిళా అధ్యక్షురాలు మాధవి, నాయకులు బొక్క సత్తిరెడ్డి, రాజు, నవీన్, నర్సింగ్‌రావు, సురేశ్, సునీల్, కార్తీక్‌యాదవ్, అశోక్, రాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

11న విద్యా సంస్థల బంద్

మెదక్ మున్సిపాలిటీ, జూలై8 ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజ్ రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలని, కార్పోరేట్ విద్యా సంస్థల్లో అక్రమ ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11వ తేదీన బంద్‌కు పిలుపు నివ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్ మెదక్ జిల్లా కార్యదర్శి దినకర్ తెలిపారు. శనివారం మెదక్ పట్టణంలోని కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 11వ తేదీన నిర్వహించే బంద్‌కు సహకరించాలని పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లను ఆయన కోరారు.

గుండె పాటుతో మృతి చెందిన నాట్కో కార్మికుడు

-కన్నీటి వీడ్కోలు పలికిన రాజకీయ ప్రముఖులు

అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

నందిగామ జూలై8,ప్రభాతవార్త :
నందిగామ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన నవాబ్ పేట రాజు గౌడ్ మృతి పట్ల ఉమ్మడి కొత్తూరు,నందిగామ మండలాల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురైయ్యారు.శుక్రవారం రాత్రి భోజనం అనంతరం నిద్రించిన రాజు గుండె పోటుకు గురై మృతి చెందినట్లు కుటుంబీకులు కన్నీరు మున్నీరైయ్యారు.స్థానిక నాట్కో కంపెనీలో పనిచేస్తున్న రాజు గౌడ్ మృతి పట్ల నాట్కో యాజమాన్యం,స్థానిక ప్రజాప్రతినిధులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.మంచి మనిషీ,మృదుస్వభావి,ఎప్పుడూ నవ్వుతూ ఉండే రాజు గౌడ్ మృతి పట్ల షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పివైస్ చైర్మన్ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎంపిపి ఎం.శివ శంకర్ గౌడ్,కేశంపేట జడ్పిటిసి పల్లే నర్సింగ్ రావు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్‌లు మృతుడు రాజు గౌడ్ భౌతికాయంపై పూలగుచ్చం ఉంచి నివాళులర్పించారు.

కడసారి కన్నీటి వీడ్కోలు పలికిన ఆప్త మిత్రులు

గుండె పోటుతో మృతి చెందిన రాజు గౌడ్ అంతిమయాత్రలో ఆప్తమిత్రుడు కడదాక అంత్యక్రియలు పూర్తయ్యేవరకు పాల్గొన్నారు. నందిగామ, కొత్తూరు ఉమ్మడి మండలాల్లో ఉన్న మిత్రలు రాజు గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నారు.రాజు గౌడ్ అంతిమ యాత్రలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,రంగాపూర్ సర్పంచ్ రమేష్ గౌడ్,చకలిగుట్ట తండా సర్పంచ్ రాజు నాయక్‌తో పాటు షాద్‌నగర్ నియోజవవర్గంలోని మండలాల ప్రజాప్రతినిధులు,నాయులు ,అభిమానులు పాల్గొన్నారు.

గుండె పోటుతో మృతి చెందిన రాజు గౌడ్‌కు సంతాపం తెలుపుతున్న వీర్లపల్లి శంకర్

తిరుమలలో శ్రీవారి విశేష సేవలో కొడంగల్ అర్చకులు

తిరుమలలో శ్రీవారి సేవలో పాల్గొన్న పండిత్ లోకూర్తి వీరేష్ అచార్య బృంధం

కొడంగల్,జూలై 8ప్రభాతవార్త
తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి విశేష సేవలో కొడంగల్ పట్టణానికి చెందిన పండిత్ లోకూర్తి వీరేష్ అచార్య(గురురాజా స్వామి) పాల్గొన్నారు. స్వామివారి సన్నిదిలో వారం రోజుల పాటు స్వామివారి కైంకర్యాల నిమిత్తం ప్రతి రోజు శ్రీమాన్ న్యాయసుధా పారాయణంతో పాటు స్వామివారి విశేష సేవలో పాల్గొన్నట్లు తెలిపారు.గతంలో టీటీడీ వైఖానస ఆగమ సలహాదారులుగా కొనసాగిన సుంధర వరధాభట్టా చార్యులు కొనసాగగ ప్రస్తుతం కొడంగల్ పట్టణానికి చెందిన లోకూర్తి వీరేష్ అచార్య స్వామివారి సన్నిధిలో విశేష సేవలు అందించడంతో ఈ ప్రాంత ప్రజలు తమ అదృష్టంగా భావించాలని అన్నారు.స్వామివారి విశేష సేవలో పాల్గొనేందుకు అరుదైన అవకాశం లభించింది.స్వామివారి విశేష సేవలో పాల్గొనేందుకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 12 మంది పండితులను ఎంపిక చేయగా అందులో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కొడంగల్‌కు చెందిన లోకూర్తి వీరేష్ అచార్యతో పాటు నారాయణపేట్ జిల్లా కేంద్రంకు పండిత్ కె.వరధా అచార్య స్వామివారి సేవలో పాల్గొన్నట్లు తెలిపారు.

లక్ష్మాపూర్‌లో డప్పు కళాకారులకు చేయూత

లక్ష్మాపూర్ గ్రామంలో డప్పు కళాకారులకు ఉచితంగ డప్పులను పంపిణీ చేసిన గ్రామ ఉపసర్పంచు కటికెల వైద్యనాథ్ పాల్గొన్న తదితరులు

శామీర్‌పేట, జూలై 8, ప్రభాతవార్త
లక్ష్మాపూర్ గ్రామంలో డప్పు కళాకారులకు ఆ గ్రామ ఉపసర్పంచు కటికెల వైద్యనాథ్ ఉచితంగ డప్పులను పంపిణీ చేశారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో స్వంత నిధులతో డప్పు కళాకారులకు డప్పులను లక్ష్మాపూర్ గ్రామ ఉపసర్పంచు వైద్యనాథ్ అందజేశారు. డప్పు కళాకారులకు చేయూతగ డప్పులను పంపిణీ చేయటం స్వంత ఖర్చుతో జరిగిందని సంతోషంగ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దండు రాజేశ్, గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కటికెల వెంకటస్వామి, గ్రామ పెద్దలు కీసరి నర్సింలు,

సిఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

శంకర్‌పల్లి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన బొమ్మ శ్రీశైలంకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి, జూలై 08 ప్రభాతవార్త:
సిఎం రిలీఫ్ ఫండ్ కింద ప్రభుత్వం అందిస్తున్న మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శంకర్‌పల్లి మండలం గోపాలపురం గ్రామానికి చెందిన బొమ్మ శ్రీశైలంకు సర్పంచ్ ఆధ్వర్యంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, నాయకులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్న సోమయాగ ఉత్సవం

శంకర్‌పల్లి మండలంలోని పొద్దుటూరు ప్రగతి రిసార్ట్స్‌లో వైభవోపేతంగా జరుగుతున్న సోమయాగ ఉత్సవాలు

శంకర్‌పల్లి, జూలై 08 ప్రభాతవార్త:
శంకర్‌పల్లి మండలంలోని పొద్దుటూరు ప్రగతి రిసార్ట్స్‌లో జరుగుతున్న సోమయాగ ఉత్సవాలకు ఎంతో మంది ప్రముఖులు భక్తి శ్రద్ధలతో విచ్చేసి పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదం తీసుకుంటున్నారు. ఈ నెల 13వ తేదీ వరకు సోమయాగ ఉత్సవాలు కన్నుల పండువగా సాగుతాయని ప్రగతి గ్రూప్ చైర్మన్ డాక్టర్ జిబికె రావు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు పాల్గొని ఆ విఘ్నేశ్వరుని కృపకు పాత్రులు కావాలని అన్నారు. 93 సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న ఈ యాగ ఉత్సవాల్లో అందరు పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ యాగ ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమై ప్రాత: ప్రవర్త్యం, సుబ్రహ్మణ్య ఆహ్వానం, చదుర్థ చిత్యు పథానం, యూపసంస్కారం, సాయం ప్రవర్త్యం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రగతి సుధమ ఆధ్వర్యంలో ప్రకృతి మాత ఫౌండేషన్ ప్రాంగణంలో ఈ నెల 13వ తేదీ వరకు ఈ యాగ ఉత్సవం కొనసాగుతుందన్నారు. యామవరం దీక్షిత అనంత కృష్ణ వాజపేయ యాజి ఆధ్వర్యంలో ఈ అప్తోర్యామ ఉత్సృష్ట సోమయాగోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రగతి గ్రూప్ ఎండి అజయ్ చంద్ర, డైరక్టర్ రామకృష్ణ, అటవీశాఖ ఐజి త్రినాథరావు, తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ చాంబర్స్ రమణమూర్తి, డాక్టర్ రవీంద ర్, ఎస్.వేణుగోపాల్, కె.రాఘవరావు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు సన్మానం

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

శంషాబాద్ జూలై8,ప్రభాతవార్త :
ఘాన్సిమియ గూడ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ ఆవరణలో నూతనంగా సిసి రోడ్డు ఏర్పాటు చేసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను ఆలయ కమిటీ చైర్మన్ గుగ్గిళ్ల రామనాథ్ ముదిరాజ్ ఆలయ కమిటీ సభ్యులు శనివారం సన్మానించారు.ప్రతి రోజు ఇక్కడికి వచ్చే వందలాదిమంది భక్తులకు సౌకర్యంగా ఉండే విధంగా రోడ్డును ఏర్పాటు చేయించినందుకు ఆయన నివాస గృహానికి వెళ్లి శాలువా పూలమాలతో సన్మానించారు.శంషాబాద్ మండలంతో పాటు అనేక గ్రామాల ప్రజలు ఇక్కడికి వచ్చి అమ్మవారి వద్ద మొక్కిన మొక్కులు తీరడంతో మొక్కులు తీర్చుకోవడం కోసం ప్రతి రోజు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారని గుగ్గిళ్ల రామనాథ్ ముదిరాజ్ తెలిపారు.వారి సవలర్యార్థం రోడ్డు నిర్మాణం చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను వారు అభినందించారు.మంగళవారం ఆలయం ఆవరణంలో జరిగే బోనాల ఉత్సవాలకు రావాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్ దేవిక జగన్ గౌడ్ ,పంచాయతీ సభ్యులు నీరటి నరేష్ ముదిరాజ్,ఇఒ వెంకన్న ప్రధాన పూజారి పగుడాల శ్రీశైలం,మల్లిఖార్జున్,జూనియర్ అసిస్టెంట్ మహిపాల్ యాదవ్,ధర్మకర్తల మండలి సభ్యులు జిల్లా వెంకటేష్ ముదిరాజ్ ముంచర్ల రాంబాబు కుమ్మరి అనిత,వెంకటేష్,తోక మహేందర్ గౌడ్,బండారు యాదయ్య,తదితరులు ఉన్నారు.

ఇంద్రారెడ్డి కాలనీలో రేణుక ఎల్లమ్మ కళ్యాణం

శంషాబాద్ జూలై8,ప్రభాతవార్త :
శంషాబాద్ పురపాలక సంఘం పరిధిలోని ఇంద్రారెడ్డి కాలనీలోని శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ దంపతులు అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు.కళ్యాణ మహోత్సవంతో పాటు వేద పండితులతో హోమం నిర్వహించారు.రేణుక ఎల్లమ్మ తల్లీ కళ్యాణ మహోత్సవం అనంతరం బోనాలను సమర్పించారు.భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ పూజ కార్యక్రమంలో బండి రవి యాదవ్ దంపతులు 14వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఇరిగిజ్జ ఈశ్వర్ ,మహేందర్,శ్రావణ్,చంద్ర,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

తలకొండపల్లి జూలై8,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల సంగాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ధ్యాప తిరుపతి రెడ్డి మాతృమూరినత లక్ష్మిదేవమ్మ మరణించారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తిరుపతిరెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వెల్జాల్ గ్రామంలో మోగిలిశెట్టి బుచ్చయ్య మాతృమూర్తి ఎల్లమ్మ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్, విష్ణువర్ధన్ యాదవ్,శ్రీకాంత్ యాదవ్,వెంకటయ్య, దస్తగిరి, మోహన్, లాల్,యాదయ్య,అవినాష్ గౌడ్,రవి,కృష్ణయ్య,పాల్గొన్నారు.

మొయినాబాద్ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జేబిఐటి సర్కిల్‌లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

తలకొండపల్లి మండలంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి

చేవెళ్ల మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని శనివారం ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీ డిసిసి అధ్యక్షుడు పడాల వెంకటస్వామి, సీనియర్ నాయకుడు నున్నపు వసంతం,చేవెళ్ళ సహకార సంఘం చైర్మన్ దేవర వెంకటరెడ్డి, నాయకులు ఆగిరెడ్డి,పెంటయ్య గౌడ్,శ్రీనివాస్‌గౌడ్,బొకులపల్లి శ్రీనివాస్‌గౌడ్, వీరేందర్‌రెడ్డి,హరిశ్చంద్రరెడ్డి,పాటి దామోదర్‌రెడ్డి,ఇబ్రహింపల్లి మల్లేష్, గుండాల రాములు తదితరులు

వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వైఎస్ఆర్

మొయినాబాద్ మండలంలో...

మొయినాబాద్, జూలై 8 ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి (వైఎస్ఆర్) ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండిపోయారని టిపిసిసి సభ్యుడు షాబాద్ దర్శన్ అన్నారు. వైఎస్ఆర్ 74వ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మొయినాబాద్ పరిధిలోని జేబిఐటి సర్కిల్‌లో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పట్నం రామ్‌రెడ్డి, జిల్లా నాయకులు జంగారెడ్డి, మండల నాయకులు రవీందర్‌రెడ్డి, మండల మైనార్టీసెల్ అధ్యక్షుడు రియాజ్, కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణారెడ్డి, సత్యనారాయణ బాబన్న, అంతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలంలో

తలకొండపల్లి జూలై8,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి,టిపిసిసి రాష్ట్ర కిసాన్ సెల్ నాయకులు మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రాములు అసెంబ్లీ సోషల్ మీడియా ఇంచార్జీ అజిమ్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి,కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విష్ణు,ఎస్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు రమేష్,మాజీ ఉప సర్పంచ్ ,చెన్న కేశవులు,కాంగ్రెస్ నాయకులు,ప్రవీణ్ రెడ్డి,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో..

షాబాద్, జూలై 8, ప్రభాతవార్త : డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో నేటికి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం షాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాంరెడ్డి, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, ఆశోక్, పార్టీమండల మహిళా అధ్యక్షురాలు ఆశ్విని, నాయకులు ఖుద్దూస్, నర్సింలు, సుభాష్‌రెడ్డి, గౌరీశ్వర్, కిషోర్, శేఖర్, జంగయ్య, కృష్ణ, వెంకట్‌రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లేష్, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, మల్లయ్యగౌడ్, నర్సింహ్మా తదితరులు ఉన్నారు.

కడ్తాల్ మండలంలో...

కడ్తాల్,జులై 08 ప్రభాతవార్త : జనహృదయ నేత, మన ప్రియతమ దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా కడ్తాల్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్యానాయక్ ఆధ్వర్యంలో వారి సేవలను గుర్తు చేసుకుంటూ తమ ఆశయాలను కొనసాగించాలని కోరుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మాట్లాడుతూ డా.వైఎస్ఆర్ పేదల ఆశాజ్యోతి, తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పీటిసి శ్రీనివాస్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి బిఖ్యానాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ చేగూరి వెంటేష్, కో ఆప్షన్ సభ్యుడు జాంగీర్‌బాబా, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రామచందర్ నాయక్, సర్పంచ్ రామ్, నాయకులు లక్ష్మయ్య, గుదరాములు, యాదయ్యగౌడ్, రామకృష్ణ, సత్యంయాదవ్, శ్రీరాములుగౌడ్, అజ్గర్ అలీ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భానుకిరణ్, క్యామ రాజేష్, ఇమ్రాన్ బాబా, బోస్ రవి, ఎర్రోళ్ల శ్రీకాంత్, రమేష్ నాయక్, ప్రవీణ్‌గౌడ్, టిల్లు మోతిలాల్, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

యాచారం మండలంలో...

యాచారం, జూలై 8 ప్రభాతవార్త : మండల పరిధిలోని గునగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పంది జయరాజ్ ఆధ్వర్యంలో శనివారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన వైఎస్ఆర్‌టిపి రాష్ట్ర నాయకులు మాదగోని జంగయ్య మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడు వైఎస్ఆర్ అన్నారు. ముఖ్యమంత్రిగా రాజీవ్ ఆరోగ్యశ్రీ, 108, 104, ఉచిత కరెంట్, జలయజ్ఞం, పొదుపు సంఘాలకు, పావలవడ్డీ, రుణాలు వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని రాష్ట్రం విడిపోయిన ప్రభుత్వాలు మారిన పథకాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయన్నారు. ఆయన ఆశయాలను సాధించాలన్నా రు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిపి జిల్లా నాయకులు దూ సరి వేణు ప్రసాద్‌గౌడ్, గోరెంకల నందకుమార్ పాల్గొన్నారు.

మొయినాబాద్ చౌరస్తాలో యాదిరెడ్డి విగ్రహం ప్రతిష్ఠిస్తాం

- చేవెళ్ల ఎంపి డాక్టర్ రంజిత్‌రెడ్డి వెల్లడి

మొయినాబాద్, జూలై 8 ప్రభాతవార్త:
త్వరలోనే మొయినాబాద్ చౌరస్తాలో తెలంగాణ అమరవీరుడు యాదిరెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని చేవెళ్ల ఎంపి డాక్టర్ జి.రంజిత్‌రెడ్డి తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్‌లో యాదిరెడ్డి తల్లి చంద్రమ్మకు డబుల్‌బెడ్ రూం ఇల్లు, ఇంటి స్థలం పట్టాను స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి ఎంపి రంజిత్‌రెడ్డి శనివారం అందజేశారు. యాదిరెడ్డి తల్లిని పరామర్శించిన అనంతరం అక్కడ యాదిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఎంపి, ఎమ్మెల్యే, తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో భాగంగా ఢిల్లీలో అమరుడైన యాదిరెడ్డి శవాన్ని ఇవ్వకుండా నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నానా యాగీ చేశారని మండిపడ్డారు. నాడు రాష్ట్ర సాధనలో ఉన్న ఉద్యమ నాయకులు కొట్లాడి యాదిరెడ్డి శవాన్ని ఇక్కడికి తీసుకుని వచ్చారని గుర్తు చేశారు. అమరుల త్యాగంతో ఏర్పడిన ఈ రాష్ట్రాన్ని కెసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకుంటున్నామని వివరించారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా యాదిరెడ్డి తల్లిని తాను స్వయంగా ఇంటికి పిలిపించుకుని పరామర్శించానని, ఇల్లు లేక ఇబ్బందిపడుతున్నామని తన దృష్టికి తీసుకురాగా తాను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి వెంటనే డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేయించామని అన్నారు. ఇంటి స్థలంతో పాటు బండ్లగూడలో 500 గజాల స్థలం కూడా ఇచ్చామని, త్వరలో పింఛన్ కూడా అందేవిధంగా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద మంగళారం గ్రామ సర్పంచ్ కోట్ల నరోత్తమ్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జడ్పీటిసి కాలే శ్రీకాంత్, ఎంపిపి కునుగునుర్తి నక్షత్రం జేవంత, స్వర్ణ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రాహుఫ్, సదానగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డప్పు రాజు, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్‌లో యాదిరెడ్డి తల్లి చంద్రమ్మకు డబుల్‌బెడ్ రూం ఇల్లు, ఇంటి స్థలం పట్టాను స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి అందజేసిన చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి

మల్లిఖార్జున స్టేజి నాటాకానికి విరాళం

కళాకారులకు విరాళం అందస్తున్న సర్పంచ్

తలకొండపల్లి జూలై8,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రదన గ్రామంలో గత నాలుగు రోజులుగా హనుమాన్ భక్తమండలి వారు శ్రీశ్రీ మల్లిఖార్జున స్వామి స్టేజీ నాటాకాన్ని వేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ బక్కి కుమార్ మాట్లాడుతూ.. .గ్రామాలలో దేవి దేవతల నాటకాలు వేయడం ద్వారా మన చరిత్ర మన ధర్మం మన భక్తి,మనిషి యొక్క నడవడిక నేర్చుకోవడానికి భక్తిభావం పెంపొందించుకోవడానికి స్టేజీ నాటకాలు ఎంతో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ ఆధ్వర్యంలో కళాకారులను శాలువాతో సన్మానించారు. కళాకారులను ప్రోత్సహిస్తూ 11వేల 116 రూపాయలను చందాగా అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాణి రాజు యాదవ్,ఎదుర వెంకటేష్,కృష్ణ వేణి యాదగిరి,రేణుక యాదయ్య,దామోదర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ప్రసాద్,ఎరుగ మౌని జంగయ్య,ఆవుల రాజయ్య,ముక్తాల నరసింహ గౌడ్,కుమ్మరి యాదయ్య,రమేష్,నిద్ర యాదయ్య,నరేష, శివానంద,రమేష్, కొమురయ్య,నిదురం శేఖర్,మారమున శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

కరెంట్ పనులను వెంటనే పూర్తి చేయాలి

ఎడి శ్రీనివాస్ రావుకు వినతిపత్రం అందజేస్తున్న శ్రీనివాస్ యాదవ్

తలకొండపల్లి జూలై8,ప్రభాతవార్త :
అసంపూర్తిగా ఉన్న కరెంట్ పనులను వెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ కోరారు.శనివానం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలోని అసంపూర్తి కరెంట్ పనులను పూర్తి చేయాలని ఎడి శ్రీనివాస్ రావుకు శ్రీనివాస్ యాదవ్ వినతిపత్రం అందజేసి కోరారు.ఈ కార్యక్రమంలో దస్తగిరి,జంగయ్య,శ్రీకాంత్ యాదవ్, రాజేందర్ రెడ్డి,వెంకటయ్య,బంధులాల్,సత్యం గౌడ్,పరంధాములు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

గట్టుఇప్పలపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలి

తలకొండపల్లి జూలై8,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేస్తున్న రిలే నిరహర దీక్ష శనివారంతో 6వ రోజు చేరుకుంది.జెఎసి వైస్ చైర్మన్ ఎంపిపి మ్యాక శ్రీనివాస్ రెడ్డి ,జెఎసి సభ్యులు దామోదర్ ,చంద్రశేఖర్ రెడ్డి,శ్యామల కుమార్,కిషన్ వాల్మీకి వార్డు మెంబర్ దేశముని రాములు,ఊరుకొండ రామచంద్రి,ముక్కాల ఆంజనేయులు గౌడ్,బోల్లి ఆదాఫ్,జోలం బుచ్చయ్య, అంజయ్య, దీక్షలో కూర్చుని గట్టుఇప్పలపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జెఎసి సభ్యులు శెట్టి రాజశేఖర్ రెడ్డి,కోల రమేష్,జెఎసి సోషల్ మీడియా కన్వీనర్ పవన్,వాల్మీకి వెంకటయ్య,మోహన్ రెడ్డి,వినోద్ బాబు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి కొత్త సిఐని కలిసిన బిఆర్ఎస్ నేతలు

శంకర్‌పల్లి, జూలై 08 ప్రభాతవార్త:
శంకర్‌పల్లి నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన వినాయక్‌రెడ్డిని శంకర్‌పల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని సిఐ వినాయక్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. తనకు నాయకులు, ప్రజాప్రతినిధుల సహకారం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్ చంద్రమౌళి, నాయకులు ప్రవీణ్‌కుమార్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన వినాయక్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నేతలు

విద్యార్థులు రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలో పాల్గొనాలి

-కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం

చేవెళ్ల శ్రీ చైతన్య కళాశాలలో రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలపై అవగాహన కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం

చేవెళ్ల, జూలై 8, ప్రభాతవార్త
విద్యార్థులు రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ క్విజ్ పోటీలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్ళ శ్రీ చైతన్య కళాశాలలోని విద్యార్థిని, విద్యార్థులతో రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ పోటీలో పాల్గొనాలని చైతన్యం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ నియోజకవర్గ నాయకుడు సున్నపు వసంతం మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆన్‌లైన్ యుత్ క్విజ్ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటాలన్నారు. విద్యార్థులకు టాప్ యాంకర్ సాధించిన వారికి ఎలక్రిక్ స్కూటర్ బహుమతిగా అందజేస్తామన్నారు. మిగితా నలభై మందికి బహుమతులను అందజేస్తామన్నారు. మొదటి బహుమతి లాప్‌టాప్, రెండవ బహుమతిగా స్మార్ట్ పోన్ తదితర బహుమతులను అందజెయడం జరుగుతుందన్నారు.ఉదయం 10 గంటలకు నుండి 6 గంటల వరకు యూత్ ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,చేవెళ్ళ సర్పంచ్ బండారి శైలజ,సీనియర్‌నాయకులు ఆగిరెడ్డి, గ్రామ కమిటి అధ్యక్షుడు బండారి వెంకట్‌రెడ్డి,యూత్ కాంగ్రేస్ మండలఅధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్,యుత్ కాంగ్రేస్ చేవెళ్ల నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి సుశాంత్, శ్రీ చైతన్య కళాశాల డైరెక్టర్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే విరాళం

దోమ.జులై 8 ప్రభాతవార్త.
మండల పరిదిలోని గుండాల్ గ్రామములో పోచమ్మ దేవాలయము నిర్మించుటకు గ్రామస్తులు ముందుకు వచ్చారు.ఈ విషయంపై గుండాల్ గ్రామస్తులు శనివారం నాడు పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి కలిసి గుడి నిర్మాణం కోసం సహాయం అందించాలని కోరగా తన వంతు సహాయంగా ఒక లక్ష రూపాయలు విరాళం అందిస్తానని హామి ఇచ్చారు.ఈ కార్యక్రమములో గుండాల్ బిఆర్ఎస్ నాయకులు జగత్‌రెడ్డి,ఆర్‌పిఐ రాష్ట్ర ప్రచార కమిటి చైర్మెన్ రామన్న,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన గుండాల్ గ్రామస్తులు

అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ ఏర్పాటు

అంబేద్కర్ విగ్రహ అవిష్కరణ నూతన కమిటీ

బొంరాస్‌పేట్,జూలై 8ప్రభాతవార్త
బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రజా సంఘాల అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ అవిష్కరణ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ కన్వీనర్‌లుగా డప్పు శ్రీనివాస్,బ్యాగరి వెంకటయ్య,కో కన్వీనర్‌లుగా కోడిగంటి మల్లన్న,ఎఫ్ఎస్ సలాం,కిషన్‌నాయక్,మతిన్,డప్పు వెంకటయ్య,డప్పు శ్రీను,పెద్ద కిష్టప్ప ,బ్యాగరి బాలప్ప,బిచ్చప్ప,వార్డు సభ్యుడు వెంకటయ్య, కాశప్ప, సమ్మయ్య,ఎం.శ్రీను,సలహాదారులుగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చంద్రయ్య,లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు సూర్యానాయక్,ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్‌పల

గుడి నిర్మాణానికి విరాళం

చౌడపూర్ జూలై8,ప్రభాతవార్త : మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి 25వేల రూపాయల విరాళాన్ని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మంది పాల్ వెంకట్ అందించారు. అనంతర సాయిచంద్ భార్య రజిని కి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ పదవి ఇవ్వ డం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్ నాయక్,రవి ,వెంకట్,నీల్య నాయక్,బద్రీ నాయక్,అశోక్ గాంగ్య,పరిగి అశోక్,మొగులయ్య,మహేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఓబీ నిర్మాణంపై అఖిలపక్షం పోరాట కార్యాచరణ

-ప్రభుత్వంపై ఒత్తిడికి నిరసన చేపట్టాలని తీర్మానం

ఘట్‌కేసర్, జూలై 8, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో అసంపూర్తిగా ఉన్న రైల్వేవంతెన నిర్మాణం పూర్తి చేసేందుకు మరోసారి పోరా టం చేయాలని అఖిలపక్షం నిర్ణయించింది. ఘట్‌కేసర్ మున్సి పల్ శివారెడ్డిగూడలోని బంధన్ పంక్షన్‌హాలులో జరిగిన అఖిల పక్ష సమావేశంలో ఈమేరకు ఏకగ్రీవంగా తీర్మాణం ఆమోదిం చారు. ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వివిధ పార్టీల నాయకు లు హజరై ఆర్ఓబీ నిర్మాణంలో జాప్యంపై తమ అభిప్రాయా లను తెలియజేశారు. రాష్ట్ర మంత్రులు మల్లారెడ్డి, ఇంద్రకర ణ్‌రెడ్డిలు గత మున్సిపల్ ఎన్నికల ముందు వచ్చి బాలాజీనగర్ ఇళ్ల క్రమబద్ధీకరణ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని, గురు కుల్‌కు కోట్లాది రుపాయల విలువైన ఆస్తులు ఉన్నా అభివృద్ధి చేయడం లేదని, రైల్వేగేటుపై నిర్మిస్తున్న వంతెన గత 15 సంవ త్సరాలుగా పెండింగ్‌లో ఉందని ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే బాధితు లకు తగిన నష్టపరిహారం చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని నాయకులు ఆరోపించారు. ఆర్ఓబీ నిర్మాణం పూర్తి చేసేంత వర కు ప్రభుత్వపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు పోరాట మార్గంలో అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈసమావేశంలో మేడ్చల్ బిఆర్ఎస్ అధ్యక్షుల వేముల మహేశ్ గౌడ్, సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బిజెపి మున్సిపల్ అధ్యక్షులు వి.హనుమాన్, జిల్లా నాయకులు వై.శ్రీనివాస్‌రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు వేముల సంజీవగౌడ్, సీపీఎం నాయకులు చింతల యాదయ్య, సబిత, సీపీఐ నాయకులు జయచంద్ర, ఈశ్వర్, ఎంఆర్‌పీఎస్ నేత మీసాల మల్లేశ్, టీజేఎస్ రాష్ట్ర నాయకులు మారం లక్ష్మా రెడ్డి, కాంగ్రెస్ మున్సిపాలిటీల అధ్యక్షులు మామిండ్ల ముత్యాలు యాదవ్, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఉల్లి అంజనేయులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, బీఎస్‌పీ జిల్లా నాయకు లు రఘు, పద్మారావు, జేసీఎస్ఎస్, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సద్భావన టౌన్‌షిప్ సమస్యలను పరిష్కరిస్తా
- మంత్రి మల్లారెడ్డి

.పోచారం సద్భావన టౌన్‌షిప్‌ను సందర్శించి మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, జూలై 8, ప్రభాతవార్త: ఎన్నో యేండ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను అతి తొంద రలోనే పరిష్కరిస్తానని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని సద్భావన టౌన్‌షిప్ ను శనివారం మంత్రి మల్లారెడ్డి సందర్శించారు. ఈ సందర్భం గా కాలనీలో నెలకొన్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసు కున్నారు. ఇక్కడ ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి బ్రోచర్‌లో ఇచ్చిన హామీ మేరకు వసతులు కల్పించలేదని అన్నారు. ఇక్కడ నివాసం ఉంటున్న వారికి కనీస వసతులు కరువయ్యారని ఈ విషయమై పలుమార్లు ఇటు మున్సిపల్ అటు ప్రభుత్వ అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన స్పందన కరువయ్యిందని మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరం అవుతా యని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయప ల్లి కొండల్ రెడ్డి, కమిషనర్ సురేశ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ద యాకర్ రెడ్డి, కౌన్సిలర్లు మెట్టు బాల్‌రెడ్డి, సింగిరెడ్డి సాయి రెడ్డి, బాలగోని వెంకటేశ్ గౌడ్, సామల శ్రీలత రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయకులు అబ్బవతి నర్సింహ, నర్రి కాశ య్య, సామల బుచ్చిరెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా బాలేశ్వర్ గుప్తా

యాలాల జులై 8,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా యాలాల మండల పరిషత్ అధ్యక్షులు తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా ఏకగ్రీవం గా ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ చేతుల మీదు గా బాలేశ్వర్‌గుప్తాను కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రా న్ని అందజేశారు. బాలేశ్వర్ గుప్తా ఆర్యవైశ్య మహాసభలో ఎన్నో బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కూడా ఉమ్మ డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, ప్రస్తుతం కూడా జిల్లా అధ్యక్షు లుగా భాద్యతలు నిర్వర్తించారు. అయితే సుమారు రెండు దశా బ్దాల కాలంగా బాలేశ్వర్ గుప్తా ఆర్యవైశ్య మహాసభలో వివిధ భాద్యతలు చేపడుతూ ఆర్యవైశ్యులకు ఎనలేని సేవలు అందిస్తు న్నారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బాలేశ్వర్‌కు రాష్ట్ర కార్యదర్శిగా పదవిని కట్టబెట్టారు. ఈ సందర్భంగ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ నిరంతరం ఆర్య వైశ్యుల సర్వతోముకాభివృద్ధికి కృషి చేస్తున్న బాలేశ్వర్‌గుప్తా మ రిన్ని సేవలందిస్తూ ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. తనపై నమ్మ కంతో కార్యదర్శి భాద్యతలు అప్పజెప్పిన అందరికి ఆయన పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన న మ్మకా న్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని బాలేశ్వర్ హామీ ఇచ్చారు.

ఆర్యవేశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శిగా నియామక పత్రం అందుకుంటున్న టి.బాలేశ్వర్‌గుప్తా

రూ.500 కోట్లతో శంషాబాద్‌లో అభివృద్ధి పనులు

-ప్రతిపక్షాలు వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం తగదు : కోడిగంటి చంద్రారెడ్డి

శంషాబాద్ జూలై8,ప్రభాతవార్త :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ ప్రాంతంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గత నాలుగేళ్లలో దాదాపు 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్య క్రమాలు చేపట్టారని శంషాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి తెలిపారు. వాస్తవాలు తెలుసుకోకుండా కొందరు ప్రతిపక్ష నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రకాష్ గౌడ్‌పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని స్పష్టం చేశారు. శంషాబాద్‌లో ప్రతి నెల కోటి పది లక్షల రూపాయల సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తున్నారని ఆయన వివరిం చారు. ఆసరా ఫించన్లు,కళ్యాణ లక్ష్మి ,షాది మూబారాక్ ,రైతుబంధు,రైతు బీమా ,కెసిఆర్ కిట్టు సిఎం రిలీఫ్ ఫండ్ పథకాల ద్వారా ప్రతినెల దాదాపుగా కోటి పది లక్షల రూపాయలు ప్రజలకు చేకూరుతున్నాయని వివరించారు. వివిధ పథకాల కింద వచ్చే నిధులతో ఇప్పటివరకు 500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారని చంద్రారెడ్డి వివరించారు. ఇన్న అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న నిధులు తీసుకురావడం లేదని విష ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలో రజకుల సంక్షేమం కోసం రెండు కోట్ల రూపాయలతో దోబిఘాట్ నిర్మాణం చేపట్టారని కోటి 16 లక్షలతో లైబ్రరి నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందని వివరించారు. దాదాపు 50 కోట్ల రూపా యలతో మంచినీటి పైప్‌లైన్ నిర్మాణం చేయడం జరిగిందని పనులు అంచలంచ లుగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు. మున్సిపాలిటీ నూతన భవన నిర్మా ణం కోసం ఐదు కోట్ల 70 లక్షల రూపాయలు మంజూరు చేయించిన ఘనత ప్రకా ష్ గౌడ్‌కే దక్కుతుందని చంద్రారెడ్డి వివరించారు. గొల్లపల్లి తుండుపల్లి ,శంషాబా ద్,నర్కుడ ప్రాంతాలలో 19 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం కోసం 228 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగై న వైద్య సదుపాయం అందించడం కోసం కాపుగడ్డ ,రాల్లగూడ బస్తీలలో ఆర్జికెలో బస్తీ దవాఖానాలు నిర్మించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన ఆరోగ్యాన్ని సైతం లేక్కచేయకుండా కరోనా సమయంలో కూడా 24 గంటల పాటు ప్రజలు అందుబాలులో ఉంటూ సేవలందించారని మండుటెండల్లో సైతం ఎక్కడ సమస్య ఉన్న అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేసిన ప్రజా నాయకుడు ప్రకాష్ గౌడ్ అని పేర్కొన్నారు. ప్రకాష్ గౌడ్ రాజకీయంగా లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారానికి దిగడం ఏమాత్రం సమంజసం కాదని హెచ్చరించారు.

పిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

- 10 నుండి మాతాశిశు ఆసుపత్రిలో ప్రతి రోజు అన్నదానం
- నిరుపేదల కోసం ఉచిత వైద్య శిభిరాలు
- వచ్చే నెల నుండి సామూహిక వివాహాలు
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

తాండూరు, జూలై 8, ప్రభాతవార్త :

పిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముమ్మర సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం తాండూరులోని తన నివాసంలో ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడారు. తాండూరు నియోజకవర్గంలో పిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో యువత భాగస్వామ్యంలో నిరంతర సేవాకార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ నెల 10వతేదీ నుండి తాండూరులోని మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు, వారివెంట వచ్చే బందువల కోసం ప్రతి రోజు ఉచితంగా అన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. నిరుపేదల కోసం ఉచితంగా వైద్య శిభి రాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టడం జరు గుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండలానికి మూడు క్లస్టర్‌లను ఏర్పాటు చేసి ప్రతి వారం వైద్య శిభిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు. వచ్చే నెల ఆగస్టు 30తేదీ, సెప్టెంబరు 1వ, 3వ తేదీలలో నియోజకవర్గ స్థాయిలో నిరుపేద కుటుంబాలకు అండగా సామూహిక వివాహ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. యువతను ప్రోత్సహించేందకు సెప్టెంబరు 10న పెద్ద ఎత్తున బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు. నియోజకవర్గం లోని వికలాంగులను దృష్టిలో ఉంచుకొని సెప్టెంబరు 23న తన పుట్టిన రోజును పురష్కరించుకొని ట్రై మోటారు సైకిళ్లను అందజేయడం జరుగుతుందని తెలిపా రు. ఇందకు కోసం ప్రతి వికలాంగుడు తన వైకల్య సర్టిఫికేట్‌ను ముందుగా నమో దు చేయించుకుంటే వారికోసం వాహనాన్ని బుక్ చేయడం జరుగుతుందని వివరిం చారు. అదేవిదంగా విద్యార్థులు ఉన్నత చదువుల కోసం తమ వంతు సహకారం అందింస్తామని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్తహించేలా క్రీడా పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. పిఎంఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపే దలకు అండగా సేవా కార్యక్రమాలను విస్తరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కరణం పురుషోత్తంరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, డిసిసిబి డైరెక్టర్ రవిగౌడ్, పట్టన అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ శోభారాణి, కౌన్సిలర్ అబ్దో రజాక్, నాయకులు సాయిపూర్ బాల్‌రెడ్డి, బోయ రాజు, ఇందూర్ ప్రకాష్, తంబాకు చంద్రశేఖర్, మసూద్, మన్మోహన్ సారడా, రొంపల్లి సంతోష్, బిర్కడ్ రఘు, భగవాన్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

బహిష్కరణ పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దొంగనాటకాలు

-రాహుల్‌గాంధీపై బిజెపి తప్పుడు కేసులు : వజ్రేశ్‌యాదవ్

ఘట్‌కేసర్‌లో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్, రాజేశ్, ముత్యాలుయాదవ్ తదితరులు

ఘట్‌కేసర్, జూలై 8, ప్రభాతవార్త:

ఎఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీకి ప్రజల్లో వస్తున్న విశేష ఆధరణ చూసి ఓర్వలేక కేంద్ర ప్రభత్వం తప్పుడు కేసులు నమోదు చేసి ఆయన పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలని కుట్ర పన్నిందని టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో శనివారం టీపీసీసీ పిలుపుమేరకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పర్యటనను బహిష్కరిస్తూ ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంబేద్కర్ చౌరస్తాలో మోదీకి వ్యతిరేకంగా నాయ కులు నినాదాలు చేస్తూ రస్తారోకో జరిపి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. టీపీసీసీ ఉపాద్యక్షులు వజ్రేశ్‌యాదవ్ పాల్గొని మాట్లాడుతూ వరగంల్‌లో ప్రధాని మోదీ పర్యటనను బహిష్కరించినట్లు రాష్ట్ర ప్రభుత్వం దొంగ నాటకాలు ఆడుతుందన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం రాహుల్‌గాంధీ పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయించేలా కుటిల యత్నాలతో బిజెపి నాయకులతో కోర్టులో తప్పుడు కేసులు పెడుతుందని ఆయన ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన గుణ పాఠం చెబుతారని, హాత్‌సేహాత్‌జోడోయాత్రతో రాహుల్‌గాంధీకి, కాంగ్రెస్‌పార్టీకి ప్రజల్లో ఆధరణ వచ్చిందని వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమ న్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి సరిత, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, డీపీసీ మాజీ సభ్యులు ఎన్‌వై.భానుప్రకాష్, పట్టణ అధ్యక్షులు ఉల్లి అంజనేయులు, పోచార ం మున్సిపల్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివా స్‌రెడ్డి, జవహర్‌నగర్ అధ్యక్షులు శ్రీకాంత్‌యాదవ్, మూడుచింతలపల్లి అధ్యక్షులు నర్సింహ్మ యాదవ్, గుండ్లపోచంపల్లి అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, కీసర అధ్యక్షులు కోళ్ల కృష్ణయాదవ్, మేడ్చల్ బిఆర్ఎస్ సెల్ అధ్యక్షులు కుర్రి మహే శ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావుగౌడ్, ఎంపిటిసి పులకంటి భాస్క ర్‌రెడ్డి, కౌన్సిలర్ చాపరాజు, మండల, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.వినోద్‌కుమార్, బొక్క సంజీవరెడ్డి, చౌదరిగూడ అధ్యక్షులు కట్ట అంజనేయులు గౌడ్, పోచారం మహిళా అధ్యక్షురాలు మాధవి, నాయకులు రాజు, నవీన్, సత్తిరె డ్డి, నర్సింగ్‌రావు, సురేశ్, సునీల్, కార్తీక్‌యాదవ్, అశోక్, రాజుయాదవ్ తది తరులు పాల్గొన్నారు.

దుద్యాల సర్పంచ్ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

-తుంకిమెట్లలో కాంగ్రెస్ పార్టీ ఆందోళన

తుంకిమెట్లలో జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొంరాస్‌పేట్,జూలై 8ప్రభాతవార్త

బొంరాస్‌పేట్ ఉమ్మడి మండలంలోని దుద్యాల గ్రామసర్పంచ్ మహ్మద్ ఖాజాపై విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తు శనివారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. హైద్రా బాద్-బిజాపూర్ జాతీయ రహదారిపై ఖైతాయించి ధర్నా,రాస్తారోకోతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నర్సిములు గౌడ్,రాజేష్‌రెడ్డి,రాంచంద్రారెడ్డి,వెంకట్రాములుగౌడ్,జయక్రిష్ణ,శేఖర్,కొడంగల్ నయ్యూం తదితరులు మాట్లాడుతు బీఆర్ఎస్ పార్టీలో చేరాలంటూ గతకొంత కాలంగా దుద్యాల సర్పంచ్ మహ్మద్ ఖాజాపై అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒత్తిడి తేవడం జరిగిందని,అంతేగాక ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సైతం పార్టీలో చేరాలని పలుమార్లు ఆయనపై ఒత్తిడి తెచ్చినా సర్పంచ్ నిరాకరించడం జరిగిం దన్నారు. పార్టీలో చేరనందుకే కక్ష్య సాధింపుతో ఎమ్మెల్యే అకారణంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ మహ్మద్ ఖాజాను సస్పెన్స్‌కు గురిచేశారని ఆరోపిం చారు. సర్పంచ్‌పై విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తి వేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు. కాగా కాంగ్రెస్ నాయకులు జాతీయ రహదా రిపై సుమారు గంట పాటు ధర్నా,రాస్తారోకో చేపట్టడంతో ఎక్కడి వాహనాలు అక్కడే రోడ్డుపై నిలిచిపోవడంతో రవాణ వ్యవస్థ స్తంబించింది. విషయం తెలుసుకు న్న ఎస్సై శంకర్ సిబ్బందితో అక్కడికి చేరుకొని ఆందోళన కారులను అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని బొంరాస్‌పేట్, కొడంగల్, దౌల్తా బాద్,దుద్యాల,కోస్గీ,మద్దూర్ తదితర మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నా యకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి తనవంతు కృషి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

షాబాద్, జూలై 8, ప్రభాతవార్త :

గ్రామాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని దామర్లపల్లి సర్పంచ్ బోకుల లింగం తెలిపారు. శనివారం మండల పరిధిలోని దామర్లపల్లి గ్రామంలో రూ.5లక్షల హెచ్ఎండీఏ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామం లో అంతర్గత మురుగు కాల్వలు, సీసీ రోడ్లు, మంచినీటి సరఫర తదితర మౌలిక సదుపా యాలు కల్పిస్తూ ఆదర ్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ స్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిగిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

పరిగి జూలై8,ప్రభాతవార్త :

స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 74వ జయంతిని శనివారం పరిగి పట్టణంలో నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ. .. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరవ లేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు,కాంగ్రెస్ నాయకులు ఆనెం ఆంజనేయు లు,కుడుముల వెంకటేష్,అనంతరెడ్డి,వైఎస్ఆర్‌టిపి కోళ్ల యాదయ్య, నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ రాజశేఖర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు,తదితరలు

'బ్రహ్మణ గర్జన' విజయవంతం చేయాలి
- బ్రాహ్మణ సమాజం జిల్లా కన్వీనర్ కరణం పురుషోత్తంరావు

జిల్లా కన్వీనర్‌గా నియామకపత్రం అందుకుంటున్న కరణం పురుషోత్తంరావు

తాండూరు, యాలాల జూలై 8, ప్రభాతవార్త :

బ్రాహ్మణుల హక్కుల కోసం, ఆత్మగౌరవం కోసం నిర్వహించే 'బ్రహ్మ గర్జన' సభను విజయవంతం చేయాలని బ్రాహ్మణ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు, బ్రా హ్మణ సమాజం జిల్లా కన్వీనర్ కరణం పురుషోత్తంరావు అన్నారు. ఈ సంద ర్భంగా శనివారం ఆయన ఓప్రకటనలో మాట్లాడుతూ.. బ్రాహ్మణుల అస్థిత్వాన్ని కాపాడుకునేందకు, బ్రాహ్మణుల కుల ధర్మ రక్షణ, న్యాపరమైన కోర్కెల సాధన, రాజకీయ పురోగమనానికి 'తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య' ఆద్వర్యంలో ఏర్పాటు చేయనున్న 'బ్రహ్మ గర్జన' సభను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 9న ఆదివారం హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మధ్యా హ్నం 2గంటలకు బ్రహ్మ గర్జన భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపా రు. ఈ సభకు వికారాబాద్ జిల్లాలోని తాండూరు, పరిగి, వికారాబాద్, కోడంగల్ నియోజకవర్గాలతో పాటు నవాబ్‌పేట్ నుండి బ్రాహ్మణ ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బ్రాహ్మణసేవా సంఘం సమాఖ్య రాష్ట్ర చైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్‌శర్మ ఆద్వర్యంలో లక్షలాది మంది బ్రాహ్మ ణులు ఈ సభలో పాల్గొని విజయవంతం చేయనున్నట్లు తెలిపారు.

ఏకలవ్య గ్రామీణ వికాస్‌లో దొంగతనం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన నిర్వాహకులు

తాండూరు, జూలై 8, ప్రభాతవార్త :

వికారాబాద్ జిల్లా తాండూరు మండల పరిధిలోని జిన్‌గుర్తి గ్రామ శివారులో కొనసాగుతున్న ఏకలవ్య గ్రామీణ వికాస్ సంస్థలో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడ్డారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనపై నిర్వాహకులు ఈనెల 1న కరణ్‌కోట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, గత జూన్ 30న రాత్రి సుమారు 1గంటల సమయంలో ఏకలవ్య సంస్థలో రెండు మైటార్లకు సంబంధించి సుమారు 150 మీటర్ల 3కె.వి విద్యుత్ వైరును గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు సంస్థలో పనిచేస్తున్న అనీల్‌పోలీసులకు ఫిర్యాదు చేశారు.

14న యాలాల మండల సర్వసభ్య సమావేశం

యాలాల జులై 8,ప్రభాతవార్త :

ఈ నెల 8వ తేదీన యాలాల మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్న ట్లు మండల అభివృద్ధి అధికారిణి పుష్పలీల శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నా రు. స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా అధ్యక్షతన ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారంభమవుతోందని ఆమె వెల్లడించారు. మండలంలోని సర్పంచులు, ఎంపిటిసి లు,వివిధ శాఖల అధికా రులు సమావేశానికి విధిగా హాజరు కావాలని ఎంపిడిఒ కోరారు.

కొడంగల్ నూతన సిఐ రాములకు సన్మానం

సీఐ రాములును సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్ రూరల్, జులై 8 ప్రభాతవార్తః

కొడంగల్ నూతన సీఐ రాములను బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. శనివా రం స్థానిక సీఐ కార్యాలయంలో సీఐ రాములను మండల పరిధిలోని అంగడి రైచూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు బిచ్చిరెడ్డి, వెంకటేశ్వ ర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కావలి అంజి, జిలానీ శాలువాతో సన్మానించారు. కార్యక్రమ లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నందివనపర్తిలో బిఆర్ఎస్ గ్రామశాఖ ముఖ్యకార్యకర్తల సమావేశం

బిఆర్ఎస్ గ్రామశాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం

యాచారం, జూలై 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం గ్రామశాఖ ఇంచార్జి బర్ల జగదీష్ ఆధ్వర్యంలో నిర్వ హించగా గ్రామశాఖ